# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


సంచిక : 85 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 24-6-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఈసీ

హైదరాబాద్,
ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో

-మిగతా 2 లో



### కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి

# కేబినేట్ ఆమోదం

- ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం
- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం
- కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత
- రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ
- బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం
- కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినెట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున

-మిగతా 2 లో



## ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

- గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
- కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్
- రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ
గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ..

-మిగతా 2 లో

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,
రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి

-మిగతా 2 లో





## అమెరికా పై ఇరాన్ ప్రతీకార దాడి..

- ఖతార్, ఇరాక్‌లోని స్థావరాలపై క్షిపణుల వర్షం
- అగ్రరాజ్యంపై ఆపరేషన్ 'బెషారత్ ఫతాహ్'
- ఇరాన్ దాడులను తిప్పికొట్టామన్న ఖతార్
- సిరియాలో బేస్‌పై ఇరాన్ అనుకూలుర దాడి!

టెహ్రాన్,
తమ అణు కేంద్రాల మీద అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ సోమవారం ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్, ఇరాక్‌లోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపించింది. అగ్రరాజ్యం దురాక్రమణకు వ్యతిరేకంగా ఆపరేషన్ 'బెషారత్ ఫతాహ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరం అల్ ఉదీద్‌పై క్షిపణులతో దాడిచేసినట్లు ఇరాన్ టీవీ వెల్లడించింది. అల్ ఉదీద్ పశ్చిమాసియాలోనే

-మిగతా 2 లో

### రైతు భరోసా నిధుల విడుదలతో

# రైతుల్లో ఆనందం

ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల



- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ

-మిగతా 2 లో



## పాక్ విమానాలకు గగనతల నిషేధం పొడిగింపు

జూలై 24 వరకు నిషేధం కొనసాగుతుందని వెల్లడి

న్యూఢిల్లీ-
పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానాలకు మన గగనతల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరో నెల పాటు పొడిగించింది. జూలై 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ విమానాలకు గగనతల నిషేధాన్ని విధిస్తూ ఏప్రిల్ 30న కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే.అనంతరం దీన్ని పొడిగిస్తూ వస్తున్నది. మరోవైపు, పాకిస్థాన్ కూడా భారత విమానాలకు తమ గగగతల నిషేధాన్ని పొడిగించింది.

-మిగతా 2 లో



## భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

-తన జీవితాన్ని సిద్ధాంతానికే అంకితం చేసిన మహనీయుడు
-ఒకే దేశం-ఒకే జెండా-ఒకే రాజ్యాంగం కోసం తుదిదాక పోరాడిన నేత
-370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ
-ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ

కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా తృణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్

-మిగతా 9 లో

## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

- నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం
- నిజామాబాద్‌లో ఈదురు గాలుల వర్షం పడే ఛాన్స్
- వాతావరణ విభాగం హెచ్చరిక



హైదరాబాద్ జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
: హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

-మిగతా 2 లో

### ప్రజలను మోసం చేయడంలో

# కాంగ్రెస్ ముందంజ



గొల్ల కుర్మలను కూడా మోసానికి గురి చేస్తే ఎలా
మాజీమంత్రి హరీస్ రావు విమర్శలు

హైదరాబాద్జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా

-మిగతా 2 లో

# కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

(మొదటి పేజీ తరువాయి)

2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుధియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్‌ని ఓడించేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్‌లోని లుధియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్‌ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్‌లో భాజపా, ఆప్ మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందన్న ఆయన.. భాజపాకు కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. తాను రాజ్యసభకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. పంజాబ్‌లోని లుధియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే..ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ పెద్దలసభలో అడుగుపెట్ట బోతున్నారంటూ విపక్షాలు పలు వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చాయి. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

### రైతు భరోసా నిధుల విడుదలతో

# రైతుల్లో ఆనందం

(మొదటి పేజీ తరువాయి)

నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

### ప్రజలను మోసం చేయడంలో

# కాంగ్రెస్ ముందంజ

(మొదటి పేజీ తరువాయి)



చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్.. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బందయినట్టే అని హరీష్ పేర్కొన్నారు. ఆత్మశుద్ధిలేని యాచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? అనే సామెతను కోట్ చేస్తూ కాంగ్రెస్ నైతికతను ప్రశ్నించారు.

# హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

(మొదటి పేజీ తరువాయి)



గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. ఈ నేపథ్యంలో నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ఃాఖఆఅఒ ఎండి ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా పై ఇరాన్ ప్రతీకార దాడి..

(మొదటి పేజీ తరువాయి)

అమెరికాకు ఉన్న అతిపెద్ద సైనిక స్థావరం. ఖతార్ రాజధాని దోహాకు వెలుపల ఉన్న ఈ స్థావరంలో సుమారు 10వేల మంది అమెరికన్ సైనికులు ఉన్నట్టు అంచనా. పశ్చిమాసియా ప్రాంతంలో తన సైనిక వ్యవహారాలకు ఈ కేంద్రం అమెరికాకు ఎంతో కీలకమైనది.దోహా సమీపంలో భారీ పేలుళ్ల శబ్దాలు వెలువడినట్టు ప్రత్యక్ష సాక్షులను ఉటంకిస్తూ రాయిటర్స్, ఏఎఫ్‌పీ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. దీంతో ఖతార్ తన గగనతలాన్ని మూసివేసింది. సురక్షిత స్థానాలకు వెళ్లిపోవాలని అమెరికా, బ్రిటన్‌లు ఖతార్‌లోని తమ పౌరులకు సూచించాయి. మరోవైపు ఇరాక్‌లోని అయిన్ అల్ అసద్ బేస్‌పైనా ఇరాన్ రాకెట్లు ప్రయోగించింది. అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ప్రతిష్ఠంభన నేపథ్యంలో ఈ దాడులు ప్రమాదకరమైన మలుపుగా నిపుణులు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. ఈ యుద్ధం పశ్చిమాసియా అంతటా విస్తరించే అవకాశం ఉన్నదని ఆందోళన చెందుతున్నారు. ఆదివారం తెల్లవారు జామున తమ అణు కేంద్రాలపై అమెరికా దాడి చేసిన వెంటనే దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రకటించింది. అందులో భాగంగానే అమెరికా సైనిక స్థావరంపై క్షిపణి దాడికి పాల్పడింది. అయితే ఇది మొదటి దాడి మాత్రమేనని ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. తమ అణుకేంద్రాలపై దాడికి అమెరికా ఎన్ని బాంబులను ఉపయోగించిందో తాము కూడా తమ ప్రతీకార దాడిలో అదే సంఖ్యలో బాంబులను ఉపయోగించామని ఇరాన్ జాతీయ భద్రతా మండలి తెలిపింది. ఇదిలా ఉండగా, ఇరాన్ ప్రతీకార చర్యల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితిని పర్యవేక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెంటనే సిట్యుయేషన్ రూమ్‌కు చేరుకున్నట్టు వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. ఆయనతోపాటు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సైనిక దళాల ముఖ్యుల ఛైర్మన్ జనరల్ డాన్ కెయిన్ కూడా ఉన్నట్టు తెలిపాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మాస్కోలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుసుకున్న అనంతరం ఈ దాడులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# పాక్ విమానాలకు గగనతల నిషేధం పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)



జూలై 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాక్ ఏప్రిల్ 24న గగనతల నిషేధాన్ని విధించి

**2025 జూన్ 24, మంగళవారం తెలుగు పంచాంగం**




**మాసం -పక్షం**
మాసం: జ్యేష్ఠ మాసం (అమాంత)
పక్షం: కృష్ణ పక్షం
**తిథి**
చతుర్దశి: జూన్ 23, రాత్రి 10:10 నుండి జూన్ 24, సాయంత్రం 6:59 వరకు
అమావాస్య: జూన్ 24, సాయంత్రం 6:59 నుండి జూన్ 25, మధ్యాహ్నం 4:01 వరకు
**నక్షత్రం**
రోహిణి: జూన్ 23, మధ్యాహ్నం 3:16 నుండి జూన్ 24, మధ్యాహ్నం 12:54 వరకు
మృగశిర: జూన్ 24, మధ్యాహ్నం 12:54 నుండి జూన్ 25, ఉదయం 10:40 వరకు
సూర్యోదయం 5:47 AM సూర్యాస్తమయం 6:49 PM
చంద్రోదయం 4:10 AM చంద్రాస్తమయం 6:00 PM
**శుభ సమయాలు**
అభిజిత్ ముహూర్తం: 11:52 AM - 12:44 PM
అమృతకాళం: ఉదయం 2:41 AM - 4:08 AM & మధ్యాహ్నం 10:01 AM - 11:27 AM
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:11 AM - 4:59 AM
**అశుభ సమయాలు**
రాహుకాలం: 3:34 PM - 5:12 PM
యమగండం: 9:03 AM - 10:40 AM
గులిక కాలం: 12:18 PM - 1:56 PM
దుర్ముహూర్తం: ఉదయం 8:24 AM - 9:16 AM , రాత్రి 11:12 PM - 11:56 PM
వర్జ్యం: ఉదయం 5:59AM - 7:26 AM , సాయంత్రం 5:59 PM - 7:26 PM

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**-9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లోకి వేసిన ప్రభుత్వం**
**-రైతుభరోసా సంబరాలను విజయవంతం చేయండి**
**-పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**కద్తాల్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంగళవారం , అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను విజయవంతం చేయాలని,టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పార్టీ శ్రేణులకు, రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు, అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని, పెద్ద ఎత్తున్న రైతులతో కలిసి పండుగల ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసి, 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎకారకు రూ. 12 వేల చొప్పున ప్రతి రైతుకు రైతు భరోసా అందించిందని, 100 శాతం రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో 9 రోజులల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వనికే దక్కిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ j సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు, మంత్రి వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దివంగత వీవీ గిరి, సంజయ్ గాంధీలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత మాజీ రాష్ట్రపతి వరాహగిరి వెంకటగిరి గిరి, దివంగత జాతీయ కాంగ్రెస్ నేత దివంగత నేత సంజయ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి తదితరులు దివంగత నేతలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి వీవీగిరి దేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమం లో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు గవర్నర్‌గా సమర్థవంతంగా పని చేశారన్నారు. బ్యాంకుల జాతీయీకరణలో వీవీగిరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వివిధ హోదాల్లో ఉన్నప్పటికీ కార్మికులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే విధానాలు, చర్యలను నిరసిస్తూ పదవులకు రాజీనామా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మరో జాతీయ నేత దివంగత సంజయ్ గాంధీ కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అని పేర్కొన్నారు.

## దేశ ఐక్యతకు పాటుపడ్డ మహానేతకు ఘన నివాళి

**-బలిదాన్ దివస్ సందర్భంగా మొక్కలు నాటి నివాళులర్పించిన మండల బీజేపీ**



**మంచాల, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ ను మంచాల మండల బీజేపీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మంచాల మండల బీజేపీ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు నూకం విజయ్ (రాజు) ఆధ్వర్యం వహించగా, గొగిరెడ్డి లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ, “ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండకూడదు” అనే నినాదంతో ఉద్యమించి ప్రాణత్యాగం చేసిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దన్నే భాషయ్య, పాండాల జంగయ్య, మారగొని శ్రీశైలం, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్, జగదీష్ రెడ్డి, సురేష్, ఐలయ్య, మంచాల గ్రామ బూత్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, ఏరుకొండ రాజు, పూర్ణచంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి



**హైదరాబాద్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నివాసంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిను సోమవారం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## మృతుని కుటుంబానికి గుర్రం కేశవులు చేయూత



**ఆమనగల్లు, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తోజుపల్లి గ్రామానికి చెందిన కాలే మహేందర్ ఆదివారం కాటన్ మిల్ ఎదుట శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు సోమవారం ఉదయం మహేందర్ మృతదేవాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు వ్యక్తిగతంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట కర్నాటి శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రహిత నిర్మాణం మనందరి బాధ్యత




**మందమర్రి జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
డ్రగ్స్ రహిత సమాజం మనందరి భాధ్యతని యువత, విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాము లు కావాలని జిల్లా డెప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఏ. భాస్కర్ పిలుపునిచ్చారు. యాంటీ-డ్రగ్ అవగాహణ వారోత్సవాలలో భాగంగా సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డీసీపీ మాట్లాడుతూ, విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాదని ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకార మయమవు తుందని అన్నారు.ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుందని, ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనదని, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి, వారిలో బలమైన అవగాహన కల్పించారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని డీసీపీ తెలిపారు.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,తహసిల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీవో, రాజేశ్వర్,ఎస్సై రాజశేఖ ర్,అదనపు ఎస్ఐ శ్రీనివా స్,పాఠశాల ఉపాధ్యాయు లు, పోలీస్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**తూప్రాన్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మెదక్ జిల్లా తూప్రాన్‌లో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పురపాలక సంఘం మరియు పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద చెరువు కట్టపై మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు యువతలో చైతన్యం కలిగించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మొక్కలు పచ్చదనానికి ప్రతీకలే కాకుండా, స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. పచ్చదారుల మధ్య జీవితం ప్రశాంతంగా సాగుతుందని, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా యువత మంచి మార్గంలో నడవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితమే కాకుండా సమాజం కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, సీఐ రంగాకృష్ణ, ఎస్ఐ శివానందములు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్ , జూన్ 23**
రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ల దృష్టిలో పెట్టుకొని గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సోమవారము రోజున చౌటుప్పల్ మండల పరిధిలోని చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బువెంకటయ్య హాజరై మాట్లాడుతూ..... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు..

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- స్థానిక సంస్థలు దగ్గర పడుతున్న సందర్భంగా..
నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండు రంగారెడ్డి



మహేశ్వరం,జూన్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఏఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్నీ దాదాపుగా రద్దు అయ్యాయి. పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి.. పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పరివేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కె.ఎల్.అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. అందులో బాగంగా నేడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పార్టీ కంస్టర్ కన్వీనర్ కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి,కోఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్,జాపాల బలరామ్,శ్రీనివాస్ కురుమ,జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు మహేశ్వరం మండలంలోని పోరండ్ల,కోళ్ళపడుకల్, లిల్లిపూర్,గట్టుపల్లి,పడుమటి తండ గ్రామలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి గ్రామాలలో ప్రజా ప్రభుత్వం చేస్తన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలకు వున్న అవగాహనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసుకున్నారు.

# స్వార్థంకోసం పార్టీ మార్పు.. మర్యాద రాఘవేందర్ రెడ్డి

-కాంగ్రెస్ పార్టీలో నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన రాఘవేందర్ రెడ్డి
-కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్



మహేశ్వరం జూన్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి మహేశ్వరం గడ్డపై. పేదింటివాడి కళ నిజం కావాలని ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి ఇల్లు నిర్మించాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకెళ్లడం జరుగుతుంది అలాగే దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రభుత్వం రేషన్ షాపులలో పేదలకు సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది మరియు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ని సరఫరా చేయడం జరుగుతుంది ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులో ఫ్రీగా ప్రయాణం చేసే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించింది ఇన్ని మంచి పథకాలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో నుండి రాఘవేందర్ రెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో.. తన అనుచరులతో టిఆర్ఎస్ కండువా కప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఘాటుగా విమర్శలు చేశారు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం పై మహిళా అధ్యక్షురాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అనేది ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటుంది కానీ ఇక్కడ అక్రమాలకు దౌర్జన్యాలకు ఎటువంటి స్థానం ఉండదని తెలుసుకున్న మర్యాద రాఘవేందర్ రెడ్డి ఎక్కడైతే కేరాఫ్ అడ్రస్ గా.. అక్రమాలకు అడ్డగా.. చెప్పుకుంటారో.. ఆ పార్టీలోకి వెళ్లడం సిగ్గుచేటు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తప్పు దోహ పట్టించడం కోసమే.. ఈ యొక్క ప్రయత్నాలు చేసినట్లుగా.. తెలియజేస్తూ తగిన బుద్ధి ప్రజలే చెప్తారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు

# పెద్దపల్లిలో అభివృద్ధి, సంక్షేమానికి శంకుస్థాపనలు

-రూ.69 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఇందిరమ్మ ఇండ్లకు పట్టాల పంపిణీ



పెద్దపల్లి, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మరో మెట్టు ఎక్కుతూ, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సోమవారం పెద్దకల్వల, పెద్దబొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో రూ.69 లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి, ఇంటి నిర్మాణాలకు ముగ్గు వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల కలలింటిని సాకారం చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అదనంగా మరో 1,000 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లకు మంజూరుతో పాటు, వచ్చే మూడేళ్లలో మొత్తం 20 లక్షల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను మోసం చేశారని విమర్శించిన ఆయన, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22,500 కోట్లతో ఇండ్ల పథకం, 21 వేల కోట్ల రుణమాఫీ, రైతు భరోసా కింద రూ.12,000 ఎకరాకు, సన్న వడ్లకు రూ.500 బోనస్, ఉచిత రేషన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల వరకు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. పెద్దపల్లి జిల్లాలో రూ.38 కోట్లు బోనస్ అందించగా, ఒక్క పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.31 కోట్లు చెల్లించామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నాయకులు నూగిల్ల మల్లన్న, బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్కూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, వినోద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

-లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేసిన డివైఎఫ్ఐ నేతలు



కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి నేతృత్వంలో జరిగిన వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో రాజీవ్ యువ వికాస్ పథకంను తక్షణమే అమలు చేసి, అర్హులైన లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలిమేల సత్పతికు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఉపాధ్యక్షుడు జి. సురేష్, నాయకులు మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. తిరుపతి మాట్లాడుతూ, స్వయం ఉపాధి రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల 25 వేల మంది యువత దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ అమలు చేయకపోవడం నిరుద్యోగ యువతలో తీవ్ర నిరాశకు దారి తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా రాజకీయ ప్రమేయం లేకుండా, పారదర్శకంగా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బడ్జెట్‌ను పెంచి, మరింత మందికి లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువతకు రూ.3 లక్షల వరకు రాయితీ రుణాలు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

# పాఠకులకు గమనిక:





మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# ప్రతీ గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు: కెఎల్ఆర్


-మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లకు 480 ఇన్చార్జులు నియామకం.
-నియామక పత్రాలు అందించిన అబ్జర్వర్ ధారాసింగ్



మహేశ్వరం జూన్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
గ్రామీణ స్థాయిలో పని చేసే కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం అబ్జర్వర్ ధారాసింగ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లల్లో 480మంది ఇన్చార్జిలు, బూత్ స్థాయిలో పదిమంది కో-ఆర్డినేటర్స్ ను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఇన్చార్జిలు, కో-ఆర్డినేటర్స్ వ్యవస్థలు దోహదపడతాయని అన్నారు.ప్రతీబూత్, గ్రామం, డివిజన్, వార్డుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రతీ గడపకు తీసుకెళ్లాలని ధారాసింగ్ అన్నారు. పార్టీ కో- ఆర్డినేటర్స్, ఇన్చార్జులకు ఈ సందర్భంగా కేఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ , స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

-సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులురవిప్రసాద్



వనపర్తి,జూన్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):
వనపర్తి పట్టణ కేంద్రంలోనీ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేదా స్పీడ్ బ్రేకర్లు వెంటనే ఏర్పాటు చేయాలని సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు గంధం పరంజ్యోతి జిల్లా సంబంధిత అధికారులను కోరారు. వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల,గ్రామాల నుండి అనేకమంది వాహనదారులు వారి అవసరాల దృష్ట్యా జిల్లా కేంద్రానికి వస్తూ పోతూ ఉంటారు. ఈ నేపథ్యంలో వనపర్తి లోని రాజీవ్ చౌక్ , అంబేద్కర్ చౌక్ , పొట్టి శ్రీరాములు చౌరస్తా, గాంధీ చౌక్, వివేకానంద చౌరస్తా, భగీరథ చౌరస్త లలో ట్రాఫిక్ సిగ్నల్స్ , స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో కొందరు వాహనదారులు అతివేగంగా,అడ్డగోలుగా వాహనాలను నడపడం ద్వారా అనేకమంది ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. అంతేకాకుండా పట్టణంలోని వ్యాపార సముదాయాల ముందు రోడ్లపై బైకులను అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తా ఉన్నారు .కాబట్టి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు సహకరించాలని సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి సంబంధిత అధికారులను కోరారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ త్యాగం అనంతం

**- శ్రీరాములు అందెల**



**బాలాపూర్,జూన్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మరియు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు లక్ష్యం కోసం లక్ష చెట్లు కార్యక్రమంలో భాగంగా నంది హిల్స్ మరియు జిల్లెల గుడా లో నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్




**యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సమూచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెల్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర సాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

**-కరీంనగర్ 12వ డివిజన్‌లో బలిదాన్ దివస్ సందర్భంగా కార్యక్రమం**



**కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ నగరంలోని 12వ డివిజన్ భగత్‌నగర్ చౌరస్తా వద్ద సోమవారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ నంపెల్లి గారి ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రోగ్రాం కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజు అడిచెర్ల, రామకృష్ణ రెడ్డి, పూర్ణచందర్, బొడ్ల శ్రవణ్ కుమార్, వంగ సంపత్, రమేష్ నంపెల్లి, వంశీ అప్పారాజు, రవి పైడ, తిప్పారపు శ్రీనివాసు, కన్నాంబ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పర్యావరణ కన్వీనర్ అడిచెర్ల రాజు, సౌత్ జోన్ పర్యావరణ కన్వీనర్ బొడ్ల శ్రవణ్, డివిజన్ ప్రజలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

# పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అడ్మిషన్లలో ప్రభంజనం సృష్టిస్తుంది

**-కళాశాల ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి**




**పెబ్బేరు,జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు, మొదటి సంవత్సరంలో విద్యార్థిని, విద్యార్థులు2025- 2026 విద్యా సంవత్సరం ప్రవేశాలు బాగా జరుగుతున్నాయని, ప్రభుత్వ కళాశాలలో చేరడానికి విద్యార్థులు తల్లిదండ్రులు ఇష్టపడుతున్నారని ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అధ్యాపకులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. పెబ్బేరు మండలంలో జిల్లా లో ఉన్నత పాఠశాలలు 11 కలవు. జిల్లా ఉన్నత పాఠశాల పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థిని విద్యార్థులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా ఇంటింటి ప్రచారం చేయడము,కళాశాలలో సదుపాయాలు కల్పించామని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియ చేయడం జరిగిందని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి తెలియజేశారు. మా కళాశాలలోని విద్యార్థులు ఈ సంవత్సరం మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించామని తెలుపుతూ, నాణ్యమైన విద్యను అందించడానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని, మా కళాశాల అధ్యాపకులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా కష్టపడి, ప్రతిరోజు వివిధ గ్రామాలకు ఉదయం ఏడు గంటలకే లంచ్ బాక్స్ తో వెళ్లి అడ్మిషన్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని తెలిపారు. మా కళాశాల అధ్యాపక బృందం ఐకమత్యంతో కష్టపడ్డ ఫలితానికి ఈ సంవత్సరం, మా కళాశాలలో అడ్మిషన్లు బాగా రోజురోజుకు పెరుగుతున్నాయని సంతోషాన్ని, ఆనందాన్ని ఇంచార్జ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు వ్యక్తం చేయడం జరిగింది. కళాశాలలోని ఎంపీసీ, బైపిసి, సిఇసి , హెచ్ ఈ సి గ్రూపులు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం గ్రూపులో ఉన్నాయని, అన్ని గ్రూపులలో అడ్మిషన్లు బాగా వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టాప్ మెంబర్స్ ఉన్నారు.

# వ్యాపార సంస్థలు ట్రెడ్ లైసెన్స్ తీసుకోవాలి

**- కమిషనర్ మహమ్మద్ షేక్**




**కల్వకుర్తి, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో వ్యాపారం చేసుకుంటున్న వ్యాపార సంస్థలు అందరూ తమ షాపుకు పురపాలక సంఘం నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని ఆదేశించారు.ఇట్టి విషయంలో ట్రేడ్ లైసెన్స్ లో పొందెందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది ముందుగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే ముందస్తు అనుమతి రావడం జరుగుతుంది,తదుపరి సిబ్బంది పరీక్షించిన తదుపరి గౌరవ కమిషనర్ డిజిటల్ సంతకంతో ట్రేడ్ లైసెన్స్ ఫైనల్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుంది.కాబట్టి వ్యాపారస్తులు అందరూ ఇది గమనించి ఇనిస్టెంట్ అప్రూవల్నే ఫైనల్ సర్టిఫికెట్ అనుకోకుండా,డిజిటల్ సంతకం ఉన్న ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు .అదేవిధంగా పుర సిబ్బంది తనిఖీ కి వచ్చినప్పుడు ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారస్తులకు చట్ట ప్రకారం తగు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరిక చేశారు.

# కాంగ్రెస్ హయంలోనే నూతన రోడ్లు..

--ప్రజల మౌలిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
-బీ.ఆర్.ఎస్ పార్టీ మోసపూరిత పార్టీ..
-మండలాలను అనుసంధానం చేస్తూ నూతన డబల్ రోడ్డు నిర్మాణాలు..
- పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు..



**పెద్దపల్లి, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు 6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు..

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..**

గత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎలిగేడు నుండి సుల్తాన్ పూర్ వరకు గర్రెపల్లి రోడ్డు వైపుగా రూపాయలు 6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విజయరమణ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నాం అలాగే త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. నియోజకవర్గంలో ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తాం అని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివృద్ధి ఆనవాలు చెరిపివేయడం ఎవ్వరీతరం కాదు

-నిధులు ఉండి టెండర్ పూర్తి అయిన బైపాస్ రోడ్డు పనులు మీ నాయకుల ప్రయోజనాల కోసం ఆపుతారా!అయ్యా ఏం.ఎల్.ఏసమాధానం చెప్పాలి
-వెంటనే బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం చేస్తాం
-బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్



**వనపర్తి,జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గత ప్రభుత్వ హయాములో ప్రారంభించబడ్డ బైపాస్ రోడ్డు పనులు వెంటనేప్రారంభించాలని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ డిమాండ్ చేశారు.

సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో గట్టు యాదవ్ మాట్లాడుతూమాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కేంద్రములో పెరుగుతున్న జనాభాకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకూడదని ఒక బృహత్తర ప్రణాళికతో రోడ్ల విస్తరణ చేపట్టి దశాబ్దాల ప్రజల కలను నెరవేర్చా లని అదేవిధంగా రవాణా వ్యవస్థ సులువుగా ఉండి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్నిఒప్పించి కేంద్రప్రభుత్వ ఆధీనములో ఉండే అటవీభూములలో బైపాస్ రోడ్డు వేయుటకు అనుమతులు తీసుకొని బైపాస్ నిర్మాణానికి రాజపేట శివారు నుండి పాన్ గల్ శివారు వరకు అర్ధచంద్రాకారంలో శ్రీకారం చుట్టారు. 03.10.2022 నాడు జి.ఓ ఆర్.టి. నం366ద్వారా 73కోట్ల రూపాయలు మంజూరు చేయించి 9.10.2023రోజు టెండర్ పూర్తి చేశారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ భానుప్రకాష్ పనులు ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం మారిన తర్వాత అట్టి బైపాస్ రోడ్డు ఊసుఎత్తకుండా నిర్లక్ష్యం చేయడం మాజీ టి.డి.పి నాయకుడు,నేటి కాంగ్రెస్ పార్టీ నాయకుడి ప్రయోజనాల కోసం ఎర్త్ వర్క్ అయిన స్థలములో మళ్ళీ మొక్కలు నాటడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే గత ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం చేపడతామని గట్టు యాదవ్ హెచ్చరించారు.ఈ సమావేశములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, నందిమల్ల. రమేష్, చిట్యాల. రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్యామా ప్రసాద్ ఆశయాల బాటలో బీజేపీ ప్రభుత్వం

-మోడీ పాలనలో అభివృద్ధికి కొత్త నిర్వచనం
- బొంతల కళ్యాణ్ చంద్ర



**తిమ్మాపూర్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామంలోని 134వ పోలింగ్ బూత్‌లో సోమవారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, "డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను బీజేపీ ప్రభుత్వం నేటికీ కొనసాగిస్తోంది. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగం చారిత్రాత్మకమైనది. 'ఒకే దేశం – ఒకే జెండా – ఒకే రాజ్యాంగం' అనే నినాదంతో ఆయన పోరాటం చేశారు" అని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, దేశ ఐక్యత కోసం ఆయన చూపిన దిశలోనే బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత 11 ఏళ్ల మోడీ పాలన దేశానికి క్రమశిక్షణ, సుపరిపాలన అనే రెండు మూలస్తంభాలతో అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని అందించిందని అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే మంత్రంతో మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తోందని తెలిపారు. సామాజిక న్యాయం, జాతీయ ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణకు శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలే మార్గదర్శకమని పేర్కొన్నారు.

# తొలిసారి ఇంటివాడైన బండి సంజయ్

--బ్యాంకు రుణంతో పాత ఇంటిని కొనుగోలో చేసిన కేంద్ర మంత్రి
-ఆ చిన్న ఇల్లు విలువ రూ.98 లక్షలు...
--అందులో బ్యాంకు లోన్ రూ.85 లక్షలు
-సుధీర్ఘ రాజకీయాల్లో కొనసాగుతున్నా ఆస్తిపాస్తుల్లేని బండి సంజయ్
-రిజిస్ట్రేషన్ ఆఫీసుకు విచ్చేసిన కేంద్ర మంత్రి
-ఇప్పటికైనా ఇల్లు కొన్నారంటూ సంతోషం వ్యక్తం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు



**కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిసారి ఓ ఇంటిని కొనుగోలు చేశారు. సుధీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న బండి సంజయ్ రెండు సార్లు కార్పొరేటర్ గా, రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఇంతకాలం తన అత్తమ్మ నివాసంలోనే ఉంటున్నారు. తన పేరిట ఒక్క ఆస్తి కూడా లేదు. ఈ నేపథ్యంలో కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయం పక్కనున్న రెండు గుంటల స్థలం కలిగిన పాత నివాసం అమ్మకానికి రావడంతో రూ.98 లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన మొత్తంలో రూ.85 లక్షలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రుణం తీసుకున్నదే. సంజయ్ సతీమణి అపర్ణ ఎస్ బీఐ ఆఫీసర్ కూడా కావడంతో బ్యాంకు లోన్ తో ఆ ఇంటిని కొనుగోలు చేయడం గమనార్హం. అందులో భాగంగా ఈరోజు కరీంనగర్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఆ ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకున్నారు. మరోవైపు తొలిసారి చిన్న ఇంటిని కొనుగోలు చేసిన బండి సంజయ్.... ఎంపీ కార్యాలయానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఆ ఇంటిని చూపించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేయడం కన్పించింది. "ఒక్కసారి కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా గెలిస్తేనే వందల కోట్ల రూపాయలు ఆస్తులు కూడబెట్టుకోవడం చూస్తున్నాం. బినామీ పేర్లతో వేల కోట్ల ఆస్తులను దాచుకోవడం చూశాం. కానీ సుధీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతున్న మా సంజయన్న మాత్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా సంపాదించుకోకుండా పార్టీకి, కార్యకర్తల కోసం ఖర్చు చేశారు. ఇన్నాళ్లకైనా ఓ ఇంటివాడైనందుకు సంతోషంగా ఉంది"అంటూ సంజయ్ అనుచరులు వ్యాఖ్యానించడం విశేషం.

# వెల్దండలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు నోటుబుక్స్, పెన్సిల్స్



**వెల్దండ, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల (ఎంఆర్సీ) విద్యార్థులకు హైదరాబాద్ విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఉచితంగా నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. విద్యా ప్రేరణకు తోడ్పడే ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవ్ రావు మాట్లాడుతూ, "మా సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 31 ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నోటుబుక్స్‌తో పాటు పాఠశాలలకు అవసరమైన ప్రాజెక్టర్లు, క్రీడా పరికరాలు కూడా అందిస్తున్నాం" అని తెలిపారు. వెల్దండ ఎంఆర్సీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల కృషిని గుర్తించి ఈ ఏడాది 150 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించామని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ఎం శ్రీమతి పావని మాట్లాడుతూ, "మా విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుగుణ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనాథ్, సంతోషి రాణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పర్యవేక్షణకు ప్రస్తుత విధానాన్నే కొనసాగించాలి.

బైఫరికేషన్ పై టీఆర్టీఎఫ్ ప్రాతినిధ్యం....



**హైదరాబాద్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పాఠశాలల మరియు విద్యాబోధన పర్యవేక్షణకు ఉన్న విధానాన్నే పటిష్టపరచాలని కొత్త విధానం అనవసర గందరగోళానికి దారితీస్తుందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ను కలిసి ప్రాతినిధ్యం చేసినట్లు టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసిన విధంగా పర్యవేక్షణకు ఒక డిఈఓ, పరిపాలనకు మరొక డిఈఓ ను మరియు మండలానికి ఇద్దరు ఎంఈఓ లను ఏర్పాటు చేయాలని కోరారు. 33 జిల్లాలు ఏర్పడినప్పటికీ 20 డీఈవో పోస్టులు కేటాయించలేదని అలాగే నూతన మండలాలకు మండల విద్యాధికారుల పోస్టులు కేటాయించలేదని పూర్తిస్థాయి జిల్లా విద్యాధికారులను కేటాయించాలన్నారు. అలాగే విద్యాశాఖ అనుమతితో అప్ గ్రేడ్ అయిన పాఠశాలలు నేటికీ మండల పరిషత్ హై స్కూల్ గా 1 నుండి 10వ తరగతులు కొనసాగుతున్నాయని, వీటిని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలుగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బై ఫర్కేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డైరెక్టర్ ను కోరారు. ఉన్న వ్యవస్థను పటిష్ట పరుస్తూ ప్యానెల్ ఇన్స్పెక్షన్ ను చేయడం ద్వారా పూర్తిస్థాయి పర్యవేక్షణ జరుగుతున్నదని, నూతన విధానం గందరగోళానికి దారితీస్తుందని టిఆర్టిఎఫ్ పేర్కొంది. ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ జారీ కి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కటకం రమేష్ విజ్ఞప్తి చేశారు.

# నాంపల్లి లో వికసిత్ భారత్ సంకల్ప సభ






**నాంపల్లి, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వికసిత్ భారత కా అమృత కాల్, సేవ, సుషాసన్, ఘరీబ్ కళ్యాణ్ కార్యక్రమాల్లో భాగంగా నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి రెడ్ హిల్స్ డివిజన్ అధ్యక్షులు దరంసింగ్ ఆధ్వర్యంలో చింతల్ బస్తిలోని అరుంధతి కమ్యూనిటీ హాల్లో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జీ తో కలిసి పాల్గొన్నరూ. బిజెపి సెంట్రల్ హైదరాబాద్ జిల్లా 11 సంవత్సరాల కార్యక్రమాల కన్వీనర్ & సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ స్వాతంత్రం వచ్చిన నాటినుండి నేటివరకు జరిగినటువంటి అభివృద్ధి గడచిన ఈ 11 సంవత్సరాల కాలంలో ఎంతో పురోగతిని సాధించింది దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల పెంచడంలో ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిల్పే పెట్టిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సుమంత్, సందీప్ సాయి, భుజంగర్ కుమార్, కొల్లూరు పవన్ కుమార్, ప్రకాష్ తో పాటు అధిక సంఖ్యలో యువకులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# రైతుల పక్షాన ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధం



**మహేశ్వరం, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉద్యమానికి సిద్ధమవుతోంది. మహేశ్వరం పిఎసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరెక్టర్ మంచే పాండు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జిల్లాలోని మిగిలిన తొమ్మిది మండలాల్లో రైతులకు రైతు భరోసా నిధులు ఇప్పటికీ జమ కాలేదు. ఈ రోజు జరిగే కేబినెట్ సమావేశంలో నిధుల విడుదలపై నిర్ణయం తీసుకోకపోతే, మహేశ్వరం మండల రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతాం" అని హెచ్చరించారు. రైతుల పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండించిన పాండు యాదవ్, "ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని, మహేశ్వరం మండలంలోని అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా నిధులు జారీ చేయాలి" అని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులను గ్రామాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని పది మండలాల్లోమహేశ్వరం, బాలాపూర్, హయత్‌నగర్, రాజేంద్రనగర్రైతు భరోసా పథకాన్ని రద్దు చేయడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సౌకర్యార్థం ఆర్టిసి బస్సు సౌకర్యం




**కుత్బుల్లాపూర్,జూన్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అభివృద్ధికి దోహదం ప్రగతి రథ చక్రం అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 125 - గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి బాలా నగర్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి దోహదం, ప్రగతిరథ చక్రం అని అన్నారు, పేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 7:00 గంటలకు, 8:30 గంటలకు తిరిగి సాయంత్రం 4:00 గంటలకు, 5:00 గంటలకు బయల్దేరి వెళ్ళే ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వాసులు, సమీప కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాధుల వేణు, సలహాదారులు సాజిద్, ఖాసీం, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలి, కోశాధికారి బింగి యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నాయకురాలు మామి తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ

**-డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్**
**- కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్**



**మహేశ్వరం జూన్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా.. భారత దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు.దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఒకే దేశంలో ఉండరాదని ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగింది. గొప్ప జాతీయవాద నాయకుడు, సంఘ సంస్కర్త, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి జరపడం జరిగింది.భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్, చేవెళ్ళ పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాదీశ్వర్, సి హెచ్ యాదయ్య, మరియు బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొవడం జరిగింది.

## శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

**బలిదాన్ దివస్ సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**మాడుగుల, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర బీజేపీ ఆదేశాల మేరకు మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేతలు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నల్ల కాసుల పెద్దయ్య యాదవ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ఎర్కలి కాటం గౌడ్, ప్రధాన కార్యదర్శులు మెట్టు శ్రీనివాస్ గౌడ్, పేర్ల హరీష్ రెడ్డి, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు గౌని చంద్రశేఖర్ గౌడ్, కార్యదర్శి కాగుల విష్ణు, కార్యవర్గ సభ్యులు బెల్లం కొండ కృష్ణ, బూత్ అధ్యక్షుడు యాచారపు రాములు, అదిమల్ల గిరి, ఎమ్మె బీరయ్య, దామెర్ల అశోక్, జవాజి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు నిర్మిస్తాయి - కొచింగ్ అమ్ముతుంది"

**పాఠశాలలు ఆలోచనను పెంచుతాయి... సంస్కృతిని నిర్మిస్తాయి... ఉపాధ్యాయులు మనిషిని తయారు చేస్తారు...**



**హైదరాబాద్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈరోజు విద్య అంటే మార్కుల కొలత కాదు, అది మనిషిని తీర్చిదిద్దే ప్రయత్నం, కానీ తక్కువ కాలంలో ఫలితాలపై దృష్టి పెడుతున్న కొచింగ్ ఇన్‌స్టిట్యూట్ల ప్రభావం వల్ల అసలైన గుణాత్మక విద్య విలువ తగ్గిపోతోంది. విద్యార్థి విజయం అంటే తక్షణ మార్కులు కాదు - అది వ్యక్తిత్వ వికాసం, మానవీయత, సంస్కారం. ఈ మార్గాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం మన సమాజానికి ఇప్పుడు అత్యవసరం.

ఈ సందర్భంలో టిఆర్ఎస్ ఏంఏ జాతీయ సలహాదారు, ప్రముఖ విద్యావేత్త, మరియు పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు డా.లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, "విద్య అంటే గురువు-శిష్య పరంపర. అది మార్కెట్ కాదు. పాఠశాలలే విద్యకు నిజమైన పునాది. ప్రతి విద్యార్థి విజయం వెనక పాఠశాల టీచర్ల శ్రమ ఉంది. కానీ వారి కృషికి గుర్తింపు ఉండటం లేదు. ఇది బాధాకరంమని ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం వచ్చింది అని పేర్కొన్నారు. పాఠశాలలు ఏమి నేర్పుతాయో మరిచిపోకండి. అక్షరాలు ఎలా రాయాలో మాటలు ఎలా పలకాల మనుషులతో ఎలా మాట్లాడాలో సమాజాన్ని ఎలా గౌరవించాలో సరైన మార్గాన్ని ఎలా అర్థం చేసుకోవాలో బాధ్యతతో ఎలా జీవించాలో ఇవన్నీ పాఠశాలలు నేర్పినవే. కానీ తుది ఫలితాల్లో పేరు మాత్రం కొచింగ్ సంస్థలకే దక్కుతుంది.

**టీచింగ్ ప్రొఫెషన్‌ను గౌరవించాలి:**

ఈ పరిస్థితిని చూస్తే, "ఉపాధ్యాయుడవాలన్న ఆశ కలిగే యువత ఎంతో తక్కువగా ఉంది." ఇది సమాజానికి ఆందోళన కలిగించాల్సిన విషయం.

ఈ నేపథ్యంలో డా. గోపాల్ రెడ్డి గారు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు "పాఠశాల ఉపాధ్యాయులు మార్కులు మాత్రమే కాదు, మనిషిని తయారు చేస్తారు. ఈ 'మనిషి తయారీ కేంద్రాల' గౌరవాన్ని పెంచాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. టీచర్ ఒక గౌరవ ప్రదమైన మార్గదర్శి ఈ వ్యవస్థను బలోపేతం చేయకపోతే, భవిష్యత్ నిర్దిష్టత కోల్పోతుంది."


**యువతకు పిలుపు:**

ఈ సాంకేతిక ప్రపంచంలో, కొద్దికాలపు విజయాల కోసం పాఠశాలల విలువను, టీచర్ల త్యాగాన్ని మర్చిపోకండి. ఈ సమాజం మిమ్మల్ని విజేతలుగా చేయగలిగితే, అది ఒక పాఠశాల బదులుగా నిలిచిన టీచర్ వల్ల వల్లనే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఏంఏ, పర్యావరణ మండలి, మరియు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఆధ్వర్యంలో స్కూల్ టీచర్ల పాత్రను గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపుదిద్దుకుంటున్నట్లు ప్రకటించారు. పాఠశాలలు విద్యను నిర్మిస్తాయి అభిమానం ఇవ్వండి. ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటుతారు. యువత టీచింగ్ ప్రొఫెషన్ వైపు రాగా చేస్తే, సమాజ భవిష్యత్తు బలపడుతుంది.

**ప్రచారం నిమిత్తం:**టిఆర్ఎస్ ఏంఏ జాతీయ సలహాదారు, చైర్మన్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, జాతీయ గ్రీన్ అంబాసిడర్, పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి డా.లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.

## గొప్ప మేధావి, జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ..

**-అఖండ భారతనికి,దేశ ఐక్యత కు నాంది పలికిన రాజకీయ నాయకుడు..**
**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్..**
**-షాద్ నగర్ పట్టణ కేంద్రంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు**




**షాద్ నగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రముఖ పార్లమెంటేరియన్,జాతీయ వాది,మాజీ కేంద్ర మంత్రి ,జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణం లో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు హరిభూషణ్ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి,యువమోర్చ నాయకులు ప్యాట అశోక్,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే" (ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు , ఇద్దరు ప్రధానులు మరియు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు ) అని కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అఖండ భారతానికి,దేశ ఐక్యత కు నాంది పలికిన గొప్ప మేధావి అని అన్నారు. అదేవిదంగా దేశంలో మూడోసారి బీజేపీ అధికారం లోకి వచ్చిందంటే దానికి కారణం పూర్వంలో సిద్ధంతాలతో కూడిన జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వల్లనే అని అన్నారు. 2047 నాటికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయిన అమృత కాలం వరకు మోడీ వికసిత్ భారత్ లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని,అఖండ భారతం కోసం దేశ ఐక్యత కోసం మనమంతా పాటు పడుదామని అన్నారు. మరియు అమ్మ పేరుతో చెట్టు నాటే గొప్ప కార్యక్రమాన్ని మోడీ పిలుపునిచ్చారని,కావున ప్రతీ ఒక్కరూ చెట్లు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం లో ప్రతీ బూత్ లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ.. డాక్టర్ ముఖర్జీ తన జీవితాన్ని భారతదేశం ఐక్యత కోసం, భారతదేశం ప్రగతి కోసం అంకితం చేశారనీ అన్నారు. ఆయన తనను తాను ఒక అసాధారణ మైన విద్వాన్ గా, మేధావిగా మలచుకొన్నారు కూడాను" అని పేర్కొన్నారు. జనసంగ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 370 ఆర్టికల్ రద్దు పైన ఎన్నో ఉద్యమాలు చేసి బలిధానం అయిన గొప్ప మహానుభావుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అనంతరం మోడీ పిలిపు మేరకు షాద్ నగర్ పట్టణం లో అమ్మ పేరుతో ఎంఆర్ఓ ఆఫీస్, ఏబి కాంప్లెక్స్ మరియు మల్లికార్జున కాలనీ లో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్నాతి శ్రీనివాస్, శేరి విష్ణువర్ధన్ రెడ్డి,మోహన్ సింగ్, లష్కర్ నాయక్, సాయి కుమార్, కాసోజు శివ,మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జీతాల కోసం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఆందోళన

**మే, జూన్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్**



**కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్) ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని, జూలై 1వ తేదీ వరకు జీతాలు చెల్లించకపోతే భార్యా పిల్లలతో కలిసి నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ ఎన్ఆర్‌హెచ్‌ఎం ఆయుష్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ, "పుట్టెడు చాకిరి చేస్తున్నా, శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం దారుణం. మే నెల జీతం ఇవ్వలేదు, జూన్ నెల అటెండెన్స్ పంపించాం. పిల్లల పాఠశాలలు మొదలవుతున్నాయి. అయినా ప్రభుత్వం స్పందించడంలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "రేపు మాపు" అంటూ జీతాలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, ఖచ్చితంగా జీతాలు ఎప్పుడు వస్తాయో చెప్పకపోవడం బాధాకరమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, శ్రమ దోపిడీకి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. జీతాలపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం కనీస మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు. జూలై 1వ తేదీ వరకు మే, జూన్ నెలల జీతాలు చెల్లించకపోతే ఎన్‌హెచ్‌ఎం కార్యాలయం ఎదుట కుటుంబాలతో కలిసి నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డా. క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులు డా. రాజమోహన్, డా. వెంకట స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ప్రభాకర్, డా. శాంత కుమార్, డా. రాజేందర్, డా. సవిత, డా. భార్గవి, డా. మృదుల, డా. హర్ష తదితరులు పాల్గొన్నారు.

# "గ్రీన్ ఇండియా - డ్రీం ఇండియా" కార్యక్రమానికి శ్రీకారం



### వివేక విద్యాభారతి, పర్యావరణ పరిరక్షణ సమితి మధ్య ఒప్పందం

**ఆమనగల్లు, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా వివేక విద్యాభారతి స్కూల్ యాజమాన్యం మరియు పర్యావరణ పరిరక్షణ సమితి మధ్య "గ్రీన్ ఇండియా – డ్రీం ఇండియా" ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పంద పత్రాల మార్పిడి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ నరేష్ దండు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సమితి సభ్యులు నిఖిల్, వెంకట్ పాల్గొన్నారు. స్కూల్ తరఫున గోలి శ్రీనివాస్ ప్రతినిధిగా ఉండగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు కింద పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, వాటి సంరక్షణ, విద్యార్థుల్లో పర్యావరణ పట్ల చైతన్యం కలిగించే కార్యక్రమాలతో పాటు అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేయనున్నారు.
**ఈ సందర్భంగా మాట్లాడిన నరేష్ దండు మాట్లాడుతూ**
"మన భవిష్యత్ పచ్చదనాన్ని పరిరక్షించడంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకం. పాఠశాలల నుంచి పచ్చదనం పునాదిని వేసుకుంటేనే 'గ్రీన్ ఇండియా' సాధ్యమవుతుంది" అని తెలిపారు.

# తూడుకుర్తిలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన

### లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య చైతన్యవంతమైన బోధన




**నాగర్ కర్నూల్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా తూడుకుర్తి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీ రఘు ఆధ్వర్యంలో నిర్వహించగా, లీగల్ అండ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ లీగల్ హెయిర్ శ్రీరామ్ ఆర్య (నాగర్ కర్నూల్ సివిల్ కోర్టు) ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై విలువైన సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ, నిర్బంధ విద్య హక్కు, కుల వివక్ష, పోక్సో చట్టం, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగిక వేధింపుల సమయంలో పోక్సో చట్టం ఎలా రక్షణ కల్పిస్తుందో వివరించారు. అలాగే 15100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా న్యాయ సలహాలు పొందవచ్చని తెలిపారు. భూమి సంబంధిత సమస్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురయ్యే సమస్యలపై డీఎల్ఎస్ఏ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని వివరించారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి కూడా ఈ సంస్థను ఆశ్రయించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, విమలాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల హెచ్ఎం రఘు మాట్లాడుతూ, "ఇన్ని చట్టాలను విద్యార్థులకు సులభంగా వివరించిన శ్రీరామ్ ఆర్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రోడ్ల అభివృద్ధి

### బీటీ రోడ్లు ,రోడ్డు వంతెనల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ, కల్వకుర్తి మండలాల పరిధిలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల పనులకు,బ్రిడ్జి నిర్మాణాలకు సోమవారం ఎమ్మెల్యే,ఎంపీ శంకుస్థాపనలు చేశారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామం నుంచి కుప్పగండ్లకు 2.50 కోట్లు,బైరాపూర్ నుంచి అజిలాపూర్ వరకు 4.80 కోట్లు,బైరాపూర్ నుంచి చాంద్రాయణపల్లి మీదుగా గోకారం వరకు 4.48 కోట్ల రూపాయలు మరియు కల్వకుర్తి మండలం గుండూర్ నుంచి రంగాపూర్ మీదుగా మొకురాల వరకు బ్రిడ్జి నిర్మాణానికి 2.40 కోట్లు,గుండూర్ నుంచి సుద్దకల్ బ్రిడ్జి కి 3.00 కోట్లు, నాగర్ కర్నూల్ రోడ్డు లో కల్వకుర్తి నుంచి పంజుగుల బ్రిడ్జి కి 2.50 కోట్లు,తర్నికల్ నుంచి తోటపల్లి బ్రిడ్జి కి 4.00 కోట్లతో పాటు తోటపల్లి లో అంగన్వాడీ భవానీకి 8.00 కోట్లతో శంకుస్థాపనలు చేశారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,భూపతి రెడ్డి,సంజీవ్ యాదవ్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి మండల టాపర్ల సన్మాన కార్యక్రమంలో - ఆకట్టుకున్న బిజ్వారం ఎస్.తిరుమలేష్ పాట

**జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సోమవారం మల్దకల్ మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి మండల టాపర్ల సన్మాన కార్యక్రమానికి ఎస్.తిరుమలేష్ హాజరై ఉపాధ్యాయుల కోరిక మేరకు చదువు యొక్క గొప్పతనంపై పాట,మాట ద్వారా వివరించారు.చదువు ద్వారానే పేదల బ్రతుకులు మారుతాయని,చదువే మనిషికి స్థిరాస్తి, అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనలపై కొనియాడుతూ పాట రూపంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాప్రదాత శేషంపల్లి నర్సింలు ఎంఈఓ సురేష్ మండలంలోని ఆయా గ్రామాల హెడ్మాస్టర్లు,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# బనకచర్లతో రాష్ట్రానికి నష్టం జరగనివ్వం..

### షాద్ నగర్ మీడియాతో ఎంపీ డీకే అరుణ స్పష్టీకరణ..



**షాద్ నగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం జరగనివ్వమని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడారని, ఇక్కడి సమస్యలను ప్రస్తావించడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. ఈ విషయంలో కేంద్రానికి కూడా స్పష్టత ఉందని ఆమె వివరించారు. ఈ ప్రాజెక్టు మాత్రమే కాదు తెలంగాణకు సంబంధించిన ఏ ప్రాజెక్టు విషయంలోనూ ఈ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నేతలు అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# శామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన అశోక్ నగర్ బిజెపి శ్రేణులు...



**కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జన్ సంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు సోమవారం రోజున కరీంనగర్ లోని అశోక్ నగర్ లో స్థానిక బిజెపి నేత జి. వి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన గొప్ప దేశ నాయకుడని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ లోని పోలింగ్ బూత్ అధ్యక్షులు 228 జింక శ్యామ్ యాదవ్, 229 తూముల ప్రదీప్ కుమార్, 230 కందుకూరు శ్రీ వాత్సవ్ 331 కట్ట రాజేష్ , శక్తి కేంద్ర ఇంచార్జ్ జీవి రమణ ఉప్పునూటి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

# హాజీపూర్‌లో ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన అచ్చంపేట ఎమ్మెల్యే

### నియోజకవర్గ వైద్య సేవలపై మంత్రి దామోదర్‌తో చర్చించిన వంశీకృష్ణ



**అచ్చంపేట, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ పరిధిలోని హాజీపూర్ చౌరస్తా వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీశైలం దైవ దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, అచ్చంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల కల్పన, అత్యవసర వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై మంత్రి దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

### ప్రజల్లోకి సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**అచ్చంపేట, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్ చౌరస్తా ఫంక్షన్ హాల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతు భరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది" అని పేర్కొన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పార్టీ విధానాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు.

# యువ మోర్చా నేత యశ్వంత్ కు హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ఆత్మకథ ఆటో బయోగ్రఫీ అందజేత...



**అంబర్పేట్, జూన్ 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయలిప్రజలకదే నా ఆత్మకథ ఆటో బయోగ్రఫీలి పుస్తకాన్ని వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకెర్ల యశ్వంత్ కు గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందజేశారు. తన స్వీయ ఆటోగ్రఫీ పుస్తకాన్ని గవర్నర్ తన స్వహస్థాలతో ఇవ్వడంతో అంకెర్ల హర్షం వ్యక్తపరిచారు. ప్రతి ఒక్కరూ వారి జీవిత చరిత్రను చదివే విధంగా ప్రోత్సహిస్తానని గవర్నర్ కు ఈ సందర్భంగా యశ్వంత్ తెలియజేయడం జరిగింది.

# సెహభాష్ లచ్చిరెడ్డి....

**-మానవత్వంలోనూ , నాయకత్వంలోనూ మీకు మీరే సాటిలి**
**-ఆస్పత్రికి వెళ్లి డీటీ రాజేష్ ఖన్నాను పరామర్శించి...అండగా నిలిచి...**
**-బిల్లులను మాఫీ చేయించి, డిశ్చార్జికి ఏర్పాటు చేసిన**
**-ఉద్యోగుల జేపీసీ ఛైర్మన్, డిసిఎం అధ్యక్షులు లచ్చిరెడ్డిలి**

హైదరాబాద్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):
మనం ఎన్నో ఉద్యోగ సంఘాలను చూస్తున్నాం.. ఉద్యోగుల హక్కుల కోసమో, పెండింగ్ డిమాండ్ల కోసమో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సాధించుకోవడం సహజం... పుట్టుకతోనే సేవా దృక్పథం పోరాట తత్వాన్ని అలవర్చుకున్న ఉద్యోగ సంఘ నేత, ఉన్నత స్థాయి అధికారిగా ఎదిగినప్పటికీ ఎలాంటి భేషజాలకు పోకుండా, ఉద్యోగ సంఘాల హక్కులైన ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు ఇప్పించి, వేలాది జిపిఓ ఉద్యోగాలు ఇప్పించి, 317 జీవోను విజయవంతంగా అమలు చేయించి (ఇలా చెప్పుకుంటా పోతే పేజీలు సరిపోవు) వేలాది మంది ఉద్యోగుల చేత వేన్నోళ్లుగా కొనియాడ బడుతూ సెహబాస్ అనిపించుకున్న ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి గురించి ప్రతిరోజు టీవీలలో, ప్రింట్ మీడియాలో మనం వింటూనే ఉన్నాం... చూస్తూనే ఉన్నాం. తోటి ఉద్యోగి అనారోగ్యంతో ఆస్పత్రి పాలై బిల్లులు చెల్లించలేక, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ ఖన్నాకు, ఆయన కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం నింపి, ఆసుపత్రి బిల్లులు మాఫీ చేయించి అండగా నిలిచిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి లో మరో కోణం అయిన మానవతా హృదయానికి తోటి ఉద్యోగులు, ఉపాధ్యాయ, ఉద్యోగ, రెవెన్యూ సంఘాల నేతల హృదయాలు చలించి పోయిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే పెండింగ్ బిల్లులను చెల్లించలేక, ఏమి చేయాలో పాలు పోక, ఎవరికీ చెప్పుకోలేక, ఒకటి కాదు రెండు కాదు లక్షల రూపాయల పెండింగ్ బిల్లులను ఎలా కట్టాలో అర్థంకాక దీనస్థితిలో ఉన్న డిప్యూటీ తహశీల్దార్ కుటుంబానికి అండగా నిలబడి, ఆస్పత్రి యాజమాన్యాన్ని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తో వి.లచ్చిరెడ్డి, కలిసి సోమవారం ఆస్పత్రికి వెళ్లి రాజేష్ ఖన్నాను పరామర్శించి డిశ్చార్జ్ కి ఏర్పాట్లు చేయించారు. అప్పటికప్పుడే ఆస్పత్రి బిల్లు సమస్యను కూడా పరిష్కరించి రాజేష్




ఖన్నా డిశ్చార్జికి ఏర్పాట్లు చేశారు. వరంగల్ జిల్లా, నల్లబెల్లి డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌ఖన్నా తీవ్రమైన అనారోగ్యానికి గురయి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. 25 రోజులకు రూ.20 లక్షలకు పైగా ఆస్పత్రిలో బిల్లు అయింది. అప్పటికే రూ.13 లక్షల వరకు కుటుంబ సభ్యులు వివిధ రూపాలలో డబ్బులు తెచ్చి బిల్లులను చెల్లించారు. మిగిలిన రూ.7 లక్షలు చెల్లించే పరిస్థితి ఆ కుటుంబానికి లేదు. మిగతా రూ. 7 లక్షలు చెల్లిస్తేనే డిశ్చార్జి చేస్తామని ఆస్పత్రి వారు తెగించి చెప్పారు. రాజేష్ ఖన్నా, అతడి కుటుంబం యొక్క



దయానీయ పరిస్థితి తెలుసుకున్న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకతో కలిసి ఆస్పత్రికి వెళ్లారు. రాజేష్‌ఖన్నాకు, అతడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అన్ని రకాలుగా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడే ఆస్పత్రిలో బిల్లుల విషయమై నిర్వాహకులతో మాట్లాడారు. మిగతా చెల్లించాల్సిన రూ.7 లక్షలు చెల్లించకుండానే సెటిల్(మాఫీ) చేసి రాజేష్ ఖన్నాను డిశ్చార్జి చేసేలా ఏర్పాటు చేశారు.

## ఇరాన్‌కు రష్యా ఎందుకు సాయం చేయట్లేదు..?

### పుతిన్ సమాధానం ఇదే..



టెహ్రాన్ జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఇరాన్ పై అమెరికా దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఆదివారం తెల్లవారుజామున ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలు లక్ష్యంగా బంకర్ బస్టర్ బాంబులతో అమెరికా విరుచుకుపడింది. అయితే, ఇరాన్‌కు సుదీర్ఘకాలం మిత్రదేశంగా ఉన్న రష్యా మాత్రం టెహ్రాన్‌కు సాయం అందించేందుక ఇప్పటి వరకూ ముందుకురాలేదు. దీంతో ఈ విషయంలో రష్యాపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విమర్శలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ తాజాగా స్పందించారు. రష్యా - ఇరాన్ దశాబ్దాలుగా సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నప్పటికీ.. రష్యన్ మాట్లాడే ప్రజలు పెద్ద సంఖ్యలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నందున ఈ వివాదంలో తటస్థంగా ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదికపై పుతిన్ మాట్లాడుతూ.. ఒకప్పటి సోవియట్ యూనియన్, రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన దాదాపు రెండు మిలియన్ల మంది ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నట్లు చెప్పారు. తమ దృష్టిలో ఇప్పుడు అది రష్యన్ మాట్లాడే దేశమన్నారు. అందుకే ఈ వివాదంలో తటస్థంగా ఉండేందకు ప్రయత్నిస్తున్నట్లు పుతిన్ వివరించారు.

## కేరళ మాజీ సిఎం అచ్యుతానందన్‌కు అస్వస్థత

### - నిలకడగా ఆరోగ్య పరిస్థితి

న్యూఢిల్లీ జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):
సిపిఎం సీనియర్ నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన సోమవారం తిరువనంతపురంలోని పట్టోంలో శ్రీ ఉత్రాడోం తిరునాల్ (ఎస్‌యుటి) ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన ఐసియులో ఉన్నారు. 2019లో స్ట్రోక్‌తో మంచం పట్టిన అచ్యుతానందన్ సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. దీంతో శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.

## భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

(మొదటి పేజి తరువాయి)

ముఖర్జీ అని స్మరించుకున్నారు. ఈరోజు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి. ఈ సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తన మాత్రుమూర్తితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన సారాంశం.... దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. ఒక్క మాటలో చెప్పాలంటే...తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్థం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ 'నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తాన్ని అణిచివేస్తా'నని చెబితే.... అందుకు ప్రతిగా "నా పార్టీని అణిచివేయడం సంగతి తరువాత చూద్దాం. అణిచివేస్తాననే మీ ఆలోచననే అణిచివేస్తా"నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరద్రుష్టి కలిగిన నాయకుడు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ కార్డు తప్పనిసరి అని విధానం తీసుకొస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం. 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

## ఇజ్రాయిల్ దాడుల్లో 500 మంది మృతి

టెహ్రాన్ -జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఇజ్రాయిల్ చేపడుతున్న దాడుల్లో ఇప్పటి వరకు 500 మంది మరణించినట్లు ఇవాళ ఇరాన్ మీడియా ప్రకటించింది. జూన్ 13వ తేదీ నుంచి ఇరాన్‌పై ఇజ్రాయిల్ అటాక్ చేస్తున్న విషయం తెలిసిందే. మృతుల సంఖ్యపై ఇవాళ ఆ దేశ ఆరోగ్యశాఖ ప్రకటన చేసింది. ఇజ్రాయిల్ నిర్వహించిన దాడుల్లో సుమారు మూడు వేల మంది గాయపడినట్లు ఇరాన్ స్టేట్ మీడియా తెలిపింది. అయితే అంతర్జాతీయ మీడియాపై ఇరాన్ ఆంక్షలు విధించడం వల్ల పలు మీడియా సంస్థలు ఆ దేశంలోకి వెళ్లలేకపోతున్నాయి. ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇరాన్‌లో ఎంత నష్టం జరిగిందన్న దానిపై స్పష్టమైన అంచనా వేయడం వీలుకావడం లేదు. ఇరాన్‌లో పనిచేస్తున్న మానవ హక్కుల సంస్థ మాత్రం మృతుల సంఖ్య రెట్టింపుగా ఉండే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నది.ఫోర్డో భూగర్భ అణు కేంద్రంపై ఇవాళ జరిగిన దాడులు గురించి ఇజ్రాయిల్ రక్షణ దళాలు ప్రకటన చేశాయి. ఫోర్డో అణు కేంద్రానికి వెళ్లే మార్గాలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. యాక్సెస్ రూట్లను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఆదివారం తెల్లవారుజామున అమెరికాకు చెందిన బీ2 బాంబర్లు.. ఫోర్డో న్యూక్లియర్ సైట్‌పై బంకర్ బస్టర్ బాంబర్లతో దాడి చేసిన విషయం తెలిసిందే.

# బిజినెస్

# ఊరటనిచ్చిన బంగారం..


## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. అగ్రరాజ్యం అమెరికా ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై మిస్సైళ్లతో విరుచుకుపడింది. అమెరికా దాడుల ప్రభావం మార్కెట్‌పై పడింది. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,704.07 పాయింట్ల వద్ద సెన్సెక్స్ నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,169.67 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,476.76 పాయింట్లకు పడిపోయింది. చివరకు 511.38 పాయింట్ల నష్టంతో 81,896.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 140.50 పాయింట్లు తగ్గి 24,971.90 వద్ద స్థిరపడింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,794 షేర్లు లాభపడగా.. మరో 2,113 షేర్లు పతనమయ్యాయి. ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించాయి. ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టీ, హీరో మోటోకార్ప్, ఎం అండ్ ఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, బ్యాంక్, టెలికాం 0.3 నుంచి 1.5 శాతం పతనమయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా, మెటల్, క్యాపిటల్ గూడ్స్ 0.3–4 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగాయి

### హైదరాబాద్‌లో తులం ధర ఎంత తగ్గిందో తెలుసా..?

బంగారం ధరలు కొనుగోలుదారులకు స్వల్ప ఊరటనిచ్చాయి. ఆభరణాల వ్యాపారులు, స్టాకిస్టులు అమ్మకాలు జరుపడంతో ధరలు దిగివచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధరలు పతనమయ్యాయి. 24 క్యారెట్స్ గోల్డ్‌పై రూ.160 తగ్గింది. దీంతో తులం ధర రూ.99,800కి చేరింది. అదే సమయంలో 22 క్యారెట్స్ పసిడి రూ.150 తగ్గి.. తులానికి రూ.99,100కి తగ్గింది. అదే సమయంలో వెండి ధర స్థిరంగా కొనసాగుతున్నది. కిలో వెండి ధర రూ.1,05,200 పలుకుతున్నది ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. మరో వైపు గ్లోబల్ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు స్వల్పంగా తగ్గి.. 3,365.40 పడిపోయింది. సోమవారం ధరలు పెరిగినా.. ఆ తర్వాత తగ్గాయని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా తెలిపారు.టెహ్రాన్‌పై వాషింగ్టన్ దాడులకు దిగడంతో పెట్టుబడిదారులు ఇరాన్ ఎలా



స్పందిస్తుందో వేచి చూస్తున్నారు. కీలకమైన పరిస్థితులను పెట్టుబడిదారులు నిశితంగా పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. యూఎస్ ఫెడరల్ బ్యాంక్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగం, యూఎస్ జీడీపీ డేటా, కోర్ పర్సనల్ కంజమ్షన్ ఎక్స్‌పెండేచర్ ఇన్‌ఫ్లమేషన్ డేటాపై పెట్టుబడిదారులు దృష్టి సారించారని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ నుంచి మిశ్రమ సంకేతాల మధ్య ద్రవ్య విధానం దిశపై కొత్త సూచనలు ఇచ్చే అవకాశం ఉన్నది. యూఎస్, యూకేతో సహా ప్రధాన ఆర్థిక వ్యవస్థల పీఎంఐ డేటా గ్లోబల్ ఫైనాన్స్ వెల్త్ గురించి కొత్త సూచనలు ఇస్తుందని కమోడిటీ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. పీఎంఐ అంటే పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్. తయారీ–సేవా రంగం కార్యకలాపాలను కొలిచే ఆర్థిక సూచిక. ఫ్లాష్ పీఎంఐ అనేది నెలాఖరుకి కొన్ని రోజుల ముందు విడుదలయ్యే నివేదిక. ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధన విశ్లేషకురాలు రియా సింగ్ ప్రకారం.. జూన్‌లో ఇప్పటివరకు దేశీయ బంగారం ధరలు 4శాతం పెరిగాయి. అయితే, బలహీనమైన డిమాండ్ కారణంగా ప్రపంచ ధరలు తగ్గుతున్నాయి. పండుగల షాపింగ్ సమయంలో మందగమనం ఉన్నప్పటికీ, గోల్డ్‌బార్స్, నాణేలకు, ముఖ్యంగా 10 గ్రాముల నాణేలపై పెట్టుబడులు డిమాండ్ బలంగా ఉంది. ద్రవ్యోల్బణ భయాలు, తక్కువ తయారీ ఖర్చులు దీనికి కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.92,300 ఉండగా.. 24 క్యారెట్స్ గోల్డ్ రూ.1,00,690 పలుకుతున్నది. వెండి ధర విషయానికి వస్తే కిలోకు రూ.1.20లక్షలు పలుకుతున్నది.

## బస్ బుకింగ్స్‌లో 30 శాతం వృద్ధి

### రెడ్‌బస్ వెల్లడి

**హైదరాబాద్**

గడిచిన ఆర్థిక సంవత్సరం 2024–25లో తెలుగు రాష్ట్రాల్లో సమిష్టిగా బస్ బుకింగ్‌లో 30 శాతం వృద్ధి నమోదయ్యిందని ప్రముఖ ఆన్‌లైన్ బస్ బుకింగ్‌యాప్ రెడ్ బస్ వెల్లడించింది. హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–విజయవాడ, తిరుపతి–బెంగళూరు, విశాఖపట్నం–హైదరాబాద్ అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో ఉన్నాయని పేర్కొంది. ఇందులో హైదరాబాద్ ప్రధాన రవాణా కేంద్రంగా నిలిచిందని పేర్కొంది. 56 శాతం మంది ప్రయాణికులు ఒక్క రోజు ముందు బుకింగ్ చేసుకోగా.. 40 శాతం మంది 1–7 రోజులు ముందు బుకింగ్స్‌ను చేసుకున్నారని రెడ్‌బస్ సిఎంఒ పల్లవి చోప్రా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ




ఎల్లప్పుడూ ఇంటర్‌సిటీ ప్రయాణంలో ముందంజలో ఉన్నాయన్నారు.

# స్పోర్ట్స్

## హెడింగ్లే టెస్టులో రాహుల్ శతక గర్జన..

### మ్యాచ్‌పై పట్టుబిగించిన భారత్..!

లీడ్స్‌లోని హెడింగ్లేలో జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్(100 నాటౌట్) సెంచరీతో విజృంభించాడు. లంచ్ తర్వాత స్పీడ్ పెంచిన రాహుల్.. షోయబ్ బషీర్ బౌలింగ్‌ల్ రెండు రన్స్ తీసి శతకం పూర్తి చేసుకున్నాడు. దాంతో, డ్రెస్సింగ్ రూమ్ బాల్కనీ నుంచి టీమిండియా కెప్టెన్ గిల్ సహ ఆటగాళ్లంతా చప్పట్లు కొడుతూ రాహుల్‌ను అభినందించారు. రాహుల్ సెంచరీ, పంత్ హాఫ్ సెంచరీలతో కదం తొక్కగా భారత్ స్కోర్ 240 దాటింది.తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసి స్వల్ప ఆధిక్యం సాధించిన టీమిండియా.. మ్యాచ్‌పై పట్టుబిగించింది. ఓవర్‌నైట్ స్కోర్ 90/2తో నాలుగో రోజు బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆదిలోనే శుభ్‌మన్



గిల్(8) వికెట్ కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న గిల్‌ను కార్సే బౌల్డ్ చేసి ఇంగ్లండ్‌కు బ్రేకిచ్చాడు. కానీ, ఆ తర్వాత వచ్చిన రిషభ్ పంత్( నాటౌట్) వచ్చిరాగానే బాదకుండా క్రీజులో కుదురుకోవడానికి ప్రాధాన్యమిచ్చాడు. అయితే అతడికి కార్సే ఓవర్లో లైఫ్ లభించింది. అనంతరం టంగ్ ఓవర్లో రాహుల్ స్లిప్‌లో కట్ షాట్ ఆడగా.. అక్కడే కాచుకొని ఉన్న హ్యారీ బ్రూక్ క్యాచ్ అందుకోలేకపోయాడు.స్టోక్స్ టీమ్ ఎంత ప్రయత్నించినా సరే రాహుల్, పంత్ వికెట్ ఇవ్వలేదు. నింపాదిగా ఆడిన వీళ్లు జట్టు ఆధిక్యాన్ని పెంచుతూ పోయారు. లంచ్ తర్వాత గేర్ మార్చిన పంత్ అర్ధ శతకం సాధించగా.. ఆ కాసేపటికే బషీర్ ఓవర్లో డబుల్స్ తీసి రాహుల్ సెంచరీ సంబురాలు చేసుకున్నాడు. స్టోక్స్ సేన బౌలింగ్ ఎత్తుల్ని చిత్తు చేస్తున్న ఈ ద్వయం ఇప్పటికే 152 పరుగుల భాగస్వామ్యంతో జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపింది. ప్రస్తుతం టీమిండియా 251 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## ఎన్నో సెంచరీలు మిస్సయ్యాను


**కోల్‌కతా**

టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మనోగతాన్ని వివరించారు. తన కెరీర్‌లో ఎన్నో సెంచరీలను చేసే అవకాశాలను మిస్ అయినట్లు పేర్కొన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ క్రికెట్‌లో గంగూలీ 38 సెంచరీలు చేశారు. కానీ మరికొన్ని సెంచరీలు చేసే అవకాశాన్ని కోల్పోయినట్లు తెలిపారు. ఎడమ చేతి బ్యాటర్ గంగూలీ.. టెస్టులు, వన్డేల్లో కలిపి మొత్తం 18575 రన్స్ చేశారు. అతను 311 వన్డేలు, 113 టెస్టులు ఆడారు. అయితే వీటిల్లో పలు సందర్భాల్లో సెంచరీలు చేసే అవకాశాన్ని చేజార్చుకున్నట్లు చెప్పారు. మీరేదైనా విషయం గురించి చింతిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ గంగూలీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నో సెంచరీలు మిస్సయ్యానని, వాస్తవానికి మరిన్ని సెంచరీలు చేయాల్సి ఉందని, ఎన్నోసార్లు 90, 80 రన్స్ స్కోర్ చేసినట్లు తెలిపారు. క్రికెట్ గణాంకాల ప్రకారం సుమారు 30 సార్లు సెంచరీకి చేరువలో గంగూలీ ఔటైనట్లు తెలుస్తోంది. ఒకవేళ గంగూలీ ఆ ఇన్నింగ్స్‌లను సెంచరీలుగా మలిస్తే, అప్పుడు అతను 50 సెంచరీల మైలురాయిని దాటేవాడు. ఒంటరిగా



ఉన్న సమయంలో.. బ్యాటింగ్ వీడియోలను చూస్తుంటానని, తన భార్య సారా లండన్‌లో ఉంటుందని, ఆమెకు దూరంగా ఉన్న సమయంలో ఆ వీడియోలు చూస్తానని, యూట్యూబ్‌కు వెళ్లి వీడియోలు చూస్తానని, 70ల్లో ఔట్ అవ్వగానే .. సెంచరీ చేయాల్సి ఉండే అన్న భావన వస్తుందన్నాడు. కానీ గతాన్ని మార్చలేమన్నారు. వన్డేల్లో గంగూలీ మొత్తం 72 హాఫ్ సెంచరీలు చేశారు. ఇక టెస్టుల్లో 35 అర్ధశతకాలు సాధించారు. కెప్టెన్‌గా కొన్ని సందర్భాల్లో కీలకమైన ఆటగాళ్లను డ్రాప్ చేయడం పెద్ద సమస్య అన్నారు. పరిస్థితులకు తగినట్లు ఆ నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చేదని, అనిల్ కుంబ్లే గొప్ప బౌలర్ కానీ, పరిస్థితుల వల్ల అతన్ని పలుమార్లు తప్పించాల్సి వచ్చిందన్నారు. తనకు ఆస్ట్రేలియా ఫెవరేట్ ప్రత్యర్థి జట్టు అని, గ్లెన్ మెక్‌గ్రాత్ చాలా ప్రమాదకర బౌలర్ అన్నారు.

## హెడింగ్లేలో పంత్ 'డబుల్ టన్'.. తొలి భారతీయుడిగా రికార్డు..!..!




హెడింగ్లే టెస్టులో భారత క్రికెటర్లు సెంచరీల పండుగ చేసుకుంటున్నారు. ఇంగ్లండ్ బౌలర్లను సునాయసంగా ఎదుర్కొంటూ కేఎల్ రాహుల్ వంద కొట్టగా.. వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ (100 నాటౌట్) సైతం మూడంకెల స్కోర్ అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీ బాదిన పంత్.. రెండో ఇన్నింగ్స్‌లోనే శతకం బాదేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఈ ఫీట్ సాధించడం అతడికి ఇదే ప్రథమం. ఇంగ్లండ్‌పై ఒకే టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో వంద కొట్టిన భారతీయుడిగా పంత్ రికార్డు సృష్టించాడు. మొత్తంగా ఈ ఘనతకు చేరువైన ఏడో ఇండియన్ క్రికెటర్‌గా రికార్డుపుటల్లో నిలిచాడీ హిట్టర్.భోజన విరామం తర్వాత గేర్ మార్చిన పంత్ పేసర్ జోష్ టంగ్ వేసిన తొలి ఓవర్లోనే వరుసగా రెండు ఫోర్లు బాదాడు. అనంతరం అతడి బౌలింగ్‌లోనే ఫోర్ కొట్టి.. డబుల్స్ తీసి ఫిఫ్టీ సాధించాడు. బషీర్‌కు చుక్కలు చూపిస్తూ లాంగాఫ్‌లో భారీ సిక్సర్ బాదాడీ చిచ్చరపిడుగు. రూట్ ఓవర్లో సింగిల్‌తో 99కు చేరిన ఈ డాషింగ్ బ్యాటర్.. బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి సెంచరీ సాధించాడు.

**గవాస్కర్ మూడు పర్యాయాలు**

పంత్ కంటే ముందు ఏడుగురు భారత ఆటగాళ్లు రెండు ఇన్నింగ్స్‌ల్లో వంద కొట్టారు. లెజెండ్ సునీల్ గవాస్కర్ ఏకంగామూడు పర్యాయాలు ఈ ఫీట్ సాధించగా.. 'వాల్' రాహుల్ ద్రవిడ్ రెండుసార్లు ఈ మార్క్ అందుకున్నాడు. మిగతా ఐదుగురిలో మాజీలు విజయ్ హజారే, విరాట్ కోహ్లీ, అజింక్యా రహానే, రోహిత్ శర్మ ఉన్నారు.